పరిశోధనలు:

కాంతిఅంటే ఏమిటి

జీవితానికి కాంతి అత్యంత ఉపయుక్తమైనది. దాని సహాయం వల్లనే అనేక జీవరాశులు "చూడ" గలుగుతున్నాయి, తమ పరిసరాలను గురించి తెలుసుకోగలుగుతున్నాయి. జంతువుల పరిణామంద్వారా లభించిన "కన్ను"ను మానవుడు ప్రధానేంద్రియంగా ఏనాడో గుర్తించాడు. అందుచేతనే 'సర్వేంద్రియాణాం నయనంప్రధానం' అన్నసూక్తిపుట్టింది.

జ్ఞానార్జనకు మనం కంటిమీద ఆధారపడుతున్నాం, వెలుగులేనిదే కన్ను పనిచెయ్యదు ప్రత్యక్షంగా చూస్తే తెలిసినట్టుగా మరోవిధంగా తెలియదు. అందుకనే మనం పిల్లలకు అనేక విషయాలు ప్రత్యక్ష బోధద్వారా తెలియజేస్తున్నాం. ప్రత్యక్షంగా చూపటానికి వీలులేనివి వర్ణించేటప్పుడు కూడామనం వినేవారులోగడకంటితో సంపాదించిన జ్ఞానంమీద చాలా వరకు ఆధారపడతాం. వీటన్నిటినీ బట్టి జ్ఞానానికీ, వెలుగుకూ గల బాంధవ్యం మనంగ్రహించవచ్చు.

అంతేకాదు, మనం జ్ఞానాన్ని "వెలుగు" అనీ, అజ్ఞానాన్ని "చీకటి" అనీ తరుచు అంటాం. కర్తవ్యం నిర్ణయించలేని సమయాల్లో గాంధీ, "నాకు వెలుగు కనిపించటంలేదు," అనేవాడు. ఎవడైనా అజ్ఞానాన్ని వదలకొట్టుకున్నాడనటానికి మనం, "వాడికి జ్ఞానోదయమయింది," అంటాం. అట్లాగే, "వాడు మోహాంధకారంలోపడి కొట్టుకుంటున్నాడు," అంటాం. తెలివిగలముఖం అనటానికి "కాంతిగలముఖం"అంటాం, 'తేజస్సుగల ముఖం" అంటాం. మనకిష్టమైన దేదన్నా కనిపించకపోతే కన్ను పాడుచుకున్నట్టున్నదంటాం. ఇటువంటి ప్రయోగాలు అంతులేనన్ని ఉన్నాయి.

ఈ ప్రపంచంలో నివసించేవారికి వెలుగునిచ్చేది ఒక్క సూర్యుడేనని చెప్పవచ్చు. నక్షత్రాల వెలుగు చాలా అల్పమైనది. మనకు ఆకాశంలో కనిపించే ఇతరగ్రహాలూ, చంద్రుడూ స్వయంప్రకాశాలుకావు. సూర్యుడి కాంతిపడి మాత్రమే అవి ప్రకాశిస్తాయి. ఉల్కలూ, మెరుపులూ ఇచ్చే వెలుగు చాలా క్షణికమైనది. అందువేత మనం వెలుగుకోసం ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ కూడా సూర్యుడిపైనే అధికంగా ఆధారపడిఉన్నాం. పరోక్షంగా ఎందుకంటే,- మనం నూనెదీపాలూ, విద్యుద్దీపాలూ పెట్టుకున్నప్పుడు కూడా సూర్యుడిపైనే ఆధారపడుతున్నాం. బొగ్గులో సూర్యరశ్మి తాలూకు శక్తి నిక్షిప్తమై ఉన్నది. సూర్యకిరణాలు సముద్రాలను అర్చి, మబ్బులు తయారుచేయగా, అవి వర్షించి నదులు పారినప్పుడు మనం ఆ నదులనుంచి జల విద్యుత్తు సంపాదిస్తున్నాం.

సూర్యుడియొక్క ప్రాముఖ్యాన్ని మన పూర్వీకులు ఏనాడోకనిపెట్టారు. ప్రపంచంలో వివిధ ప్రాంతాల సూర్యోపాసన అమలులో ఉండేది. మన దేశంలోలాగే అనేక దేశాలలో సూర్యుడికి ఆలయాలు కూడాఉండేవి. అంతేకాదు. జ్ఞానాన్ని వెలుగుతో పోల్చినట్టే పాతకాలపు మానవులు సూర్యుణ్ణి కంటితో పోల్చారు. "తచ్చక్షుర్దేవహితం," "పశ్యేమ శరదశ్శతం," "చక్షుర్మిత్రస్య వరుణస్యాగ్నేః" అని మన పూర్వీకులు సూర్యుణ్ణి గురించి అన్నారు. సూర్యచంద్రులను ఈశ్వరుడి రెండు కళ్ళుగా పోల్చారు. కన్నులు కాంతిని వెదజల్లుతాయన్న భావం మన సాహిత్యంలోనూ, నిత్యవ్యవహారంలోనూ కూడా తరుచు గమనిస్తాం. "సూర్యచంద్రులు సాక్షిగా," అంటే వారుచూసేవాటిని! "వాడికళ్ళు ప్రకాశించాయి నిప్పులుకక్కాయి, మెరిశాయి, కాంతిహీనమయ్యాయి," వంటి ప్రయోగాలు కొల్లలు. "చల్లని చూపు", "వాడి చూపు (లేక, కన్ను) నామీద పడింది." మొదలైన ప్రయోగాలుకూడా ఇలాటివే. "సురసురా చూశాడు", "తొలిచేటట్టు చూశాడు", "చూపులతోతడివాడు" మొదలైనప్రయోగాలన్నిటిలోనూ కంటినుంచి ఏదోవచ్చి చూడబడే వస్తువుపై పడుతుందన్న అపోహ వుంది.

నిత్య వ్యవహారంలోనూ, ఆలంకారికమైన భాషలోనూ ఇలాటి ప్రయోగాలు పట్టివ్వవు. సూర్యుడ్తమించాడంటాం. సూర్యుడు అస్తమించడని మనకు తెలుసు నిజం చెప్పాలంటే సూర్యుడు కనపడకుండా భూమి తిరిగి పోయిందనాలి. అలా ఎవరూ అనరు. ఎవరన్నా అన్నప్పటికీ ఎవరూ అర్థం చేసుకోలేరు. "నన్ను కాంచనా సోపనా లేక కన్నులప్పై మూసికొనినవి తారకలు" అని కవి అంటే మనం దాన్ని సరిగానే అర్థంచేసుకోగలం.

కాని ఈ భ్రమను సాంకేతిక దేశాలలో శాస్త్రవేత్తలు సయితం అనేక శతాబ్దాలపాటు అనుభవించారంటే అది నిజంగా ఆశ్చర్యపడదగిన విషయం. క్రీస్తుకు పూర్వం శాస్త్రజ్ఞానాన్ని అపారంగా సంపాదించి, గణితం జ్యోతిషం మొదలైన శాఖాగణితం కిందికి వస్తాయి.

న్యూటన్ చేసిన మొదటి ప్రయోగాలు నిజానికి అపూర్వమైనవి కావు. ఆయన మూడు పలకల గాజునిన్ను (ప్రిజం) కూడా తెల్ల (సూర్య) కాంతిని ప్రసరింపజేసి రెండోవైపున ఇంద్రధనస్సులోని రంగులుకాంతి తెప్పించాడు. ఇది కొత్త సంగతి కాదు. అంతకు పూర్వం యీ విషయం అనేకమంది చేసిచూసినదే. అయితే వారెవరూ గ్రహించలేకపోయినవిషయంన్యూటన్ గ్రహించాడు. తెల్ల కిరణాలు "ప్రిజం"లోనుంచి ప్రసరించి రంగుల కిరణాలయి, విసనకర్రలాగా విచ్చుకుంటాయని గమనించిన వారంతా, అది "ప్రిజం"లో ఉన్న "విస" అనుకున్నారు. న్యూటన్ అలా అనుకోలేదు. తెల్లకిరణాలలో ఈ వివిధ రంగుల కిరణాలన్నీ కలగాపులగంగా కలిసి ఉన్నాయనీ, "ప్రిజం" గుండా ప్రసరించేటప్పుడు అవి వేరు వేరు ప్రమాణాలలో వంగటంవల్ల వేరుపడి "విచ్చుకున" దేనికారంగు తెలియవస్తున్నదని ఆయన ఊహించాడు. ఈ రంగు కిరణాలను తిరిగి మరొక 'ప్రిజం'లోనుంచి ప్రసరింపజేసి మళ్లా తెల్లకిరణాలను ఆయన తెప్పించాడు.

న్యూటన్ ఇంకొక ప్రయోగం కూడా చేశాడు. "ప్రిజం"చేత వేరు చేయబడిన వేరువేరురంగుల కిరణాలను వేరువేరుగా మరొక "ప్రిజం" నుంచి ప్రసారంచేస్తే వాటిలో మార్పులేదు. ఒక "ప్రిజం" ద్వారా సృష్టి అయిన "ఎర్ర" కిరణాలు మాత్రం యింకో "ప్రిజం"నుంచి ప్రసరిస్తే "ఎర్ర" కిరణాలుగానే ఉండిపోయాయి. ఎర్రకిరణాలనూ, ఆకుపచ్చకిరణాలనూ కలిపితేపసుపుపచ్చ కిరణాలువచ్చాయి. ఊదారంగు కిరణాలనూ, ఆకుపచ్చ కిరణాలను కలిపితే నీలం కిరణాలు వచ్చాయి. అవి మిశ్రమ వర్ణాల కిరణాల్లాగా కనపడనేలేదు.

తెల్లకాంతి అనేది అనేక రంగుల కిరణాల సమ్మేళనమేనని, ఆ వివిధ రంగుల కిరణాలను వేరుచేయటమే "ప్రిజం" చేస్తున్న పనిఅని 1672లో న్యూటన్ ప్రకటించాడు. కాంతిని గురించి ఒక్క విషయం స్పష్టీకరించబడింది: సృష్టిలో రంగుల కిరణాలు తప్ప తెల్లకిరణాలంటూలేవు!

(ఇంకా వుంది)

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

రహస్య పద్ధతిపైనే పంచాయితీ ఎన్నికలు

జరపాలని కోవూరు కమ్యూనిస్టు కమిటీ విజ్ఞప్తి

కోవూరు; జనవరి 27

నెల్లూరుజిల్లా కోవూరు పట్టణ కమ్యూనిస్టుకమిటీ సమావేశం ఇటీవల శ్రీ గంధం పోతురాజుగారి అధ్యక్షతన జరిగింది.

చర్చల అనంతరం సైనర్‌పంచాయితీలకు జరిపే ఎన్నికలు ప్రివైడింగు ఆఫీసరు ఎదుట బహిరంగంగా చెప్పే పద్ధతిని గాక రహస్యపద్ధతినే జరపాలనీ, తెలుగు ప్రాంతాలన్నింటితో సత్వర విశాలాంధ్ర నిర్మాణం జరగాలనీ కోరుతూ కొన్ని తీర్మానాలు చేశారు.

సినిమా

'భారతదర్శనం'

(సోవియట్ నాయకుల భారతదేశ పర్యటన)

సోవియట్ ప్రధాన మంత్రి బుల్గానిన్, సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి కృశ్చేవ్‌ల భారతదేశ సందర్శనం చరిత్రలోనే ఒక ప్రధానమైన ఘటన. ఈ ప్రియతమ అతిథులిరువురూ, వారితోవచ్చిన బృందమూ మన దేశంలో సుమారు నెలరోజులు పర్యటించారు. దేశంలో అన్ని ప్రాంతాలను వారు చూడ్డానికి వీల్లేకపోయినా, ముఖ్యమైన నగరాలను, పరిశ్రమలు, ప్రాజెక్టుల ప్రాంతాలను తిలకించారు. వారు వెళ్ళినచోటల్లా అసంఖ్యాక జనసామాన్యం ఆనందోత్సాహ భరితులై, వారికి స్వాగతమిచ్చారు. వారున్నంతసేపు పండుగ చేసుకున్నట్లు పరవశులైనారు. వారి మాటలు వినిభాష తెలియకపోయినా, దిగంతాలు మారుమ్రోగేట్టు హర్షాతిశయం వెలిబుచ్చారు. "హిందీ-రూసీ భాయ్‌భాయ్" అనే నినాదం వేల నాలుగు చెరగులా ప్రతిధ్వనించింది. భారత ప్రజలు, సోవియట్ ప్రజలూ వేలాది సైళ్ళమూరంలో నున్నప్పటికీ, ముప్పైన్నడూ లేనంతగా ఆప్తులైనారు.

అయితే ఇంత జరిగినప్పటికీ, సోవియట్ నాయకులను చూచే భాగ్యం అందరికీ కలగలేదు. లక్షలాది ప్రజానీకం వారిని కళ్లారా దర్శించినప్పటికీ, వారిని వారికి మన ప్రజ లిచ్చిన ఘనస్వాగతాన్ని చూడలేని వారు కోట్లాదిగా ఉండిపోయారు. చూచినవారైనా ఎక్కడో ఒకచోట చూడగలరేగాని, దేశంలోని యితర ప్రాంతాల్లో జరిగిన సన్మానోత్సవాలను చూచే అవకాశం వారికైనా వుండదు. ఈ లోటునంతా కొంతవరకైనా తీర్చగలసాధనం సినిమా.

భారతప్రభుత్వ ఫిలిండివిజన్ వారు బుల్గానిన్, కృశ్చేవ్‌ల పర్యటనను డాక్యుమెంటరిగా "భారత దర్శనం" అనే పేరుతో గేవాకలర్‌లో నిర్మించారు. ఆంధ్రదేశంలో ఇది మొన్ననే భారత రిపబ్లిక్ దినోత్సవంనాడు విజయవాడ విజయ టాకీస్‌లో విడుదలైంది.

సోవియట్ నాయకులకు మన ప్రజ లిచ్చిన అపూర్వ స్వాగతమూ, వారు దర్శించిన పరిశ్రమలు, ప్రాజెక్టులు, శాస్త్రీయ పరిశోధక సంస్థలు, సభలు మున్నగునవన్నీ చిత్రీకరించడంలో ఫిలిం నిర్మాతలు కృతకృత్యులైనారు. ఇలాంటి డాక్యుమెంటరీ తీయడం శ్రమతో కూడుకున్నవిషయం. అవసరమైన ఏంగిల్స్ కొరకు నానా అవస్థలూ పడవలసి వుంటుంది. ప్రేక్షకుడికి ప్రతి సంఘటన మనస్సుకు హత్తుకు పోయ్యేట్లు చూపడం అవసరం. అంచేత అన్ని హంగులూ సమకూరితేనే గాని డాక్యుమెంటరీ రాణించదు. కొద్ది లోపాలున్నప్పటికీ "భారతదర్శనం" ఎవరికీ ఆశాభంగం కలిగించదు. ముఖ్యంగా రంగుల మేళవింపు మనోజ్ఞంగా వుంది.

పోతే, కొన్ని ముఖ్యమైన సంఘటనలను వదిలివేయడం, కొన్నింటిని అనవసరంగా పెంచడం జరిగింది. ఉదాహరణకు సోవియట్ నాయకులు బొంబాయి, బెంగుళూరు, పూనా, మద్రాసు సభలలో ఉపన్యసించిన దృశ్యాలు బొత్తిగా లేనేలేవు. కొన్ని లక్షలమంది హాజరైన ఈ సభలను చూపకపోవడం సరికాదు. అలాగే కలకత్తాలో జరిగిన బ్రహ్మాండమైన సభను చూపినప్పటికీ, సభకు హాజరైన 30 లక్షల ప్రజానీకాన్ని విపులంగా చిత్రించడానికి మరికొంత ప్రయత్నించి వుండవలసింది.

సోవియట్ నాయకులు దర్శించిన ప్రాజెక్టులను, పరిశ్రమలను కొంత చూపటం అవసరమే. అయితే, రెండవ భాగంలో సింద్రీ, తదితర ఫ్యాక్టరీలలో బుల్గానిన్, కృశ్చేవ్‌ల బృందాన్ని కెమెరా పూర్తిగా పిన్‌పాయింట్ చేసి, అదేపనిగా పిసుపువచ్చేంతవరకు యంత్రాలను చూపుతూ కూచోడం జరిగింది. యంత్రాలను చూపకుండా ఎప్పుడూ అతిథులనే చూపాలని కాదు. రెండింటి మధ్య సమన్వయం వుండాలి. అదే పనిగా వీళ్లనే ఫోకస్ చేస్తున్నాడేమిటి అనిగాని, అదే పనిగా యంత్రాలు చూపుతున్నాడేమిటి అనిగానీ ప్రేక్షకుడు విసుగుచెందే అవకాశం కలుగకుండా చాకచక్యంగా తగు మోతాదులో రెండింటినీ మేళవించాలి. మొదటి భాగంలో దీన్ని బాగా సాధించినప్పటికీ, రెండవభాగంలో 'ఇదొక ప్రచారమ ఏమిటి' అనే అభిప్రాయం కలుగుతోంది.

ఈ లోపాలున్నప్పటికీ, వీటివల్ల చిత్రాన్ని ఆనందించడానికి అవరోధమేమీ కలగదు. ఆయా సన్నివేశాలలో వాతావరణానికి తగినట్లు ప్రవేశపెట్టిన సంగీతం కూడా వీనులవిందుగా వుంది.

భారత సోవియట్ మైత్రిని సన్నిహితం చేయడానికి తోడ్పడే ఇలాంటి చిత్రం నిర్మించిన ఫిలిం డివిజన్ వారు అభినందనీయులు.

ఆంధ్రదేశంలో ఇంగ్లీషు కామెంటరీతో కూడిన చిత్రాన్ని విడుదల చేశారు. ఫిలిం డివిజన్‌వారికి తెలుగు శాఖ వుంది. వారు సామాన్యంగా ప్రతి న్యూస్‌రీల్‌కి డాక్యుమెంటరీ తెలుగు వ్యాఖ్యానం జోడిస్తూనే వుంటారు. అలాంటప్పుడు యిక్కడ ఇంగ్లీషు వ్యాఖ్యాన సహిత చిత్రం ఎందుకు విడుదల చేశారో తెలియడంలేదు. ఒకవేళ తెలుగు వ్యాఖ్యానం వారు తయారుచేయకపోతే, దాన్ని వెంటనే తయారు చేయడం కష్టమైన పనేమీకాదు. అశేష ఆంధ్ర ప్రజానీకం చిత్రాన్ని చూచి ఆనందించాలంటే తెలుగు వ్యాఖ్యానం తప్పనిసరిగా అవసరం. అందుచేత ఇందుకు ఫిలిండివిజన్ వారు వెంటనే పూనుకొని, తెలుగు వ్యాఖ్యానంగల చిత్రాన్ని ఆంధ్రదేశంలోవిడుదలచేస్తారనిఆశిస్తున్నాం.

—జి. ఆర్.

అలీబాబా 40 దొంగలు

ఈ చిత్రం ఫిబ్రవరి 9 వ తేదీన విడుదల కాబోతుంది.

బిమల్‌రాయ్ దేవదాసు

ఫిబ్రవరి 17 తేదీన ఆంధ్రలో విడుదల చేయటానికి నిశ్చయించబడింది.

చిన్నారిలోకం

[5 వ పేజీ తరువాయి]

విజయవాడ

విజయవాడవించి పేట బాల సంఘంవారు ఇటీవల జరిపిన కథానికల పోటీ వివరాలను సంఘ కార్యకర్త శ్రీ పిళ్ళా సుబ్బారావు శాస్త్రిగారు ఇలా తెలియచేస్తున్నారు.

ఇటీవల జరిపిన కథానికల పోటీ ఫలితముల వివరాలు

"మొదటి బహుమతి పొందినది" సరోజిని (10 సం॥) సైజాగ్, 'బడిగంట' అనే పుస్తకం బహుమతిగా పంపాము.

ద్వితీయ బహుమతి పదిమందికి యివ్వటం జరిగింది. ఆ రచయితల పేర్లు ఇవి:

చి॥ ప్యాటమాణయ్య (జోగిపేట), చి॥ తొండెపు రాజకుమారి (మంగళగిరి), చి॥ శీతపల్లి సూర్యారావు (గుంటూరు), చి॥ కూర్మా విశ్వనాథం (చింతపల్లు), చి॥ వేముల కుటుంబరావు (చీరాల), చి॥ సత్యనారాయణరావు (విజయవాడ-2), చి॥ గుజ్జల నాగేశ్వర్రావు (విజయవాడ), చి॥ కలతోటి చిట్టి (విజయవాడ), చి॥ పూడిపెద్ది వెంకటసోపనాధసుందర సుబ్రహ్మణ్యేశ్వరకృష్ణమూర్తి(విశాఖపట్నం-2) చి॥ వెంకటనాగేశ్వర్రావు (విజయవాడ).

వీళ్ళందరికీ 'వెన్నముద్దలు' అనే పుస్తకం బహుమతిగా పంపబడింది.

ఈ పోటీలో పాల్గొన్న బాలబాలికలందరికీ మా అభినందనాలు.

భట్టిప్రోలు

క్రొత్తపేట బాలసంఘం ఆధ్వర్యాన 14, 15 తేదీల్లో ఆటలపోటీలు, దస్తూరీ, కథలు, ముగ్గులు, చిత్రకళ, వీటన్నిటిలో పోటీలు జరుపబడినాయి. బహిరంగసభకు హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ చలంచర్ల బ్రహ్మయ్యగారు అధ్యక్షత వహించారు. శ్రీ పాతూరి మధుసూదనరావు భాగవతార్‌గారు సభను ప్రారంభించారు. వక్తలు కుల మత భేదాలు లేకుండా, చక్కగా బాలసంఘం కృషిచేస్తున్నందుకు అభినందించారు. ఇలాంటివారే భావిపౌరులై శాంతిని కాపాడగలరని అభినందించారు. పోటీల్లో గెలుపొందినవారికి అధ్యక్షులుబహుమతులుపంచిపెట్టారు చిత్రకళ, దస్తూరి: (1) సిరందాసు నరసింహస్వామి, దస్తూరి: (2)కొడాలి రామారావు, పాటలు: (1) దివి వెంకటసుబ్బారావు, (2) లుయలీధుల రామమోహనరావు, ముగ్గులు: మద్దుల లక్ష్మీనృసింహం, పరుగు: మహ్మద్ షరీఫ్, చెదుగుడు: (1) కస్తూరిటీము (2) నెహ్రూటీము, నేతాజీటీము. ఛాంపియన్: (1) కొడాలి సీతారామయ్య (2) కొలకలపూడి సుబ్బారావు, ఉత్తమనాటిక: 'మాయ', లక్షాలాల నాటికకు ప్రత్యేకంగా వెల్లటూరు వెంకట్రామాచారిగారు వెండిపతకం ఇచ్చారు.

ఉప్పుగుండూరు

సంక్రాంతి పండుగ సందర్భంలో బాల సంఘం ఆధ్వర్యాన బాల బాలికలు ఊరేగింపులు, ఆటల పోటీలు, బహిరంగసభ జరిగాయి. గెలిచిన వారికి యల్. ఆంజనేయులుగారు బహుమతులు పంచి పెట్టారు.

కురుమద్దాలి.

బాల సంఘం తరఫున 14, 15 న సంక్రాంతి ఆటల పోటీలు జరిగాయి. నేతాజీటీమ్ (కురుమద్దాలి), కనుమూరు టీమ్, కురుమద్దాలిటీమ్, స్రాకాటీమ్, (ఉగుటూరు) పి. వెంకటేశ్వరరావు అండ్ పార్టీ, సి. హెచ్ ఉమామహేశ్వరరావు అండ్ పార్టీ, కె. తిరుమలరావు అండ్ పార్టీ, వి. నారాయణరావు అండ్ పార్టీ, పి. వెంకటేశ్వరరావు, కె. కుసుమకుమారి, జి. నాగేశ్వరరావు, జి. వి. కృష్ణారావు, వై. పడగయ్య, కె. తిరుమలరావు, సి. శేషారావు, టి. లక్ష్మీనారాయణ, వి. కృష్ణారావు, కె. లక్ష్మయ్య, టి. శివుడు, యన్. రంగారావుగార్లకు చెదుగుడు, కో-కో, సైకిల్ రేసింగ్, టగ్-ఆఫ్-వార్, క్యారమ్ బోర్డు, దస్తూరి, డిబేట్ పోటీలలో వెండికప్పు రింగు, నెట్, వాలీబాల్, 5 మెడల్సు 2 పెన్నులు, 12 అద్దాలు, 12 దువ్వెనలు, 7 సబ్బుపెట్టెలు, హ్యాండ్ బేగ్, 14 పెన్సిళ్లు, బ్లేడులు, స్కేళ్ళు, రుమాలులు బహుమతులుగా పంచబడ్డాయి. యలమంచి వెంకటేశ్వరరావు బి.ఎ.బి.ఎల్ గారి అధ్యక్షతన బహిరంగ సభ జయప్రదముగా ముగిసింది.

ఉప్పలపాడు

1956 వ సంవత్సరము జనవరి 1 వ తేదీన గుంటూరుజిల్లా బాపట్ల తాలూకా ఉప్పలపాడులో శ్రీ చుండి చినబాపయ్యగారి అధ్యక్షతన ముప్పైమంది బాలురు సమావేశమై బాలసంఘమును నిర్మించుకొంటిమి- అధ్యక్షులుగా శ్రీ జుజ్జారపు పుల్లయ్యను, కార్యదర్శిగా శ్రీ వెంటేల కోటేశ్వరరావును యెన్నుకోవడమైనది. బాలసంఘం తరఫున ఆటల పోటీలు జరుపుటకు "అల్లరి పిల్లలు" అను నాటికను నేర్చుకొనుటకు కార్యవర్గము తీర్మానించినది. బాలసంఘ సభ్యులంతా కుల, మత, వర్గభేదములు లేకుండా బాలసంఘ లక్ష్యాలైన "ఆరోగ్యం, ఆనందం, అభివృద్ధి" కొరకు కృషి చేయవలయునని తీర్మానించిరి.

తనికెళ్ళ

ఖమ్మం తాలూకా తనికెళ్ళ గ్రామంలో మొట్టమొదట ముగ్గురు బాలికలు "బుర్రకథ" నెదలైన వైజ్ఞానికి ప్రదర్శనాలు నేర్చుకుందామని ముందులు పెట్టగానే గ్రామంలోని అనేకమంది తల్లులు తమ పిల్లలకు కూడా నేర్పవలసిందని, ప్రజాసేవకు బాలికలకుకూడా వినియోగించదలచామని ఆదర్శంగా ముందుకువచ్చి కార్యకర్తలను కోరుతున్నారు. ఇప్పటికి ఏడుగురు బాలికలు 8-10 సం. వయస్సు గలవారిని వైజ్ఞానిక ప్రదర్శనాలు నేర్చుకొనుటకై వచ్చినారు. ఇంకా కొందరు తమ పిల్లలను పంపుటకు సిద్ధంగా వున్నారు.

ఇదేవిధంగా ఖమ్మం జిల్లాలో అనేక గ్రామాలలో ప్రజాసేవకొరకు తల్లులు తమ పిల్లలను పంపుటకు సిద్ధంగా వున్నారు. ఇప్పటికి ఖమ్మం కొణిజర్ల, శిపురం గ్రామాలలో కూడా చిన్న పాపలు వైజ్ఞానిక ప్రదర్శనాలు అలవర్చుకుంటున్నారు. కొందరు పాపలు ధైర్యంగా ముందుకు వచ్చి బహిరంగ ప్రదర్శనాలు కూడా యిస్తూ ప్రజాదరణ పొందుతున్నారు.

పోతురెడ్డిపల్లి

నూజివీడు తాలూకా పోతురెడ్డిపల్లిలో చిన్నారిలోకం పిలుపు నందుకొని బాలసంఘం స్థాపించబడింది. సభ్యులు సుమారు 80మంది వున్నారు. సంఘ నిర్వహణకు ప్రెసిడెంటుగా వెంకటకృష్ణయ్య, కార్యదర్శిగా సుబ్బారావును ఎన్నుకొన్నారు.

సంఘానికి ప్రవేశరుసుములేదు. కార్యక్రమాలకు, వేడుకలకు చందాలు వేసుకొని నిర్వహిస్తున్నారు.

కొంత డబ్బు చందాలుగా వసూలు చేసి విగిలినది బ్లాకు డెవలప్‌మెంటు వారి ద్వారా ఆటవస్తువులు, పుస్తకాలు, పత్రికలు తెప్పించుకొన్నారు. బాట్‌మెంటెన్, క్యారమ్సుబోర్డు రింగ్ టెన్నీసు పరికరాలు వున్నాయి కార్యక్రమంలో బ్లాక్ డెవలప్‌మెంటువారు దినవల్లిలో జరిపిన పుత్సవాలలో ప్రథమ బహుమతి పొందారు. గ్రామంలో ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని బాలసాహిత్యము కొనిపించారు.

విధిగా రోజూ హాజరుపట్టీ అమలు జరుపుచున్నారు. విశాలాంధ్ర, చందమామ, ఆంధ్రప్రభ పత్రికలు వస్తున్నాయి.

వైజ్ఞానికంగా బాలసంఘ సభ్యులే స్వంతంగా అన్నదమ్ములు నాటికలు వ్రాసి, విచిత్ర వేషాలు గ్రామ పెద్దలకు ప్రదర్శనం యిచ్చారు. బాలలందరూ సంఘంగా కూడిన తర్వాతే ప్రధానంగా వాళ్ళు దృష్టి ఆటలు, పాటలు మీద కేంద్రీకరించబడింది.

వారూ-వీరూ

చాలా శ్రమ జేసినారు
వేలమంది కూలివారు
పగలు రాత్రి యనకవారు
బండరాళ్లు మోసినారు
ఒక వంతెన కట్టినారు
ఒహో యనని వారెలేరు
పెద్దలు వేంచేసినారు
ప్రసంగాలు చేసినారు
దారిపోయె మంత్రిపేరు
దానిమీద చెక్కినారు
కష్టపడిన వారు వేరు
కీర్తిపొందు వారు వేరు

— జి. ఆర్. వేపకొమ్మ

రేమల్లి

కృష్ణాజిల్లా నూజివీడు తాలూకా రేమల్లి గ్రామంలో శ్రీ ఎనమదల అల్లాభక్షుగారి అధ్యక్షతన యీ నెల 16 వ తేదీన బహిరంగసభ జరిగింది. కూలీ రైతుల సమస్యలపట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న అవకతవకల విధానాలను విమర్శిస్తూ శ్రీ దాసరి నాగభూషణరావుగారు ఉపన్యసించారు. రైతు-కూలీలు తమ సమస్యల పరిష్కారానికి రాజకీయ విభేదాలతో నిమిత్తం లేకుండా ఐక్యంగా పోరాడాలని శ్రీ నాగభూషణరావుగారు అన్నారు.

Read

PEACE REVIEW

IN A BEAUTIFUL FORMATION
FIRST QUALITY PAPER

★ Up-to-date information on International Events
★ Reviews
★ News of the Peace Movement
★ Features of general interest

Subscription Rates Annual - Rs 5/-,
Six Months - Rs 2-8,
Single Copy - As 8/-

Please send your order to the Manager,
Peace Review, 14, Munshi Niketan, Kamala, Delhi.

"యాత్రికులు"

"పట్టణాపురమ్ము బుట్టకెత్తి - తట్ట బుట్టలన్ని కావడిలోపెట్టి
గంపెడు సంసారం వెంట నిడుకొని - తిన్నడొళ్ళో నిద్రచేయక
తిరుగాడే జీవనయాత్రికులు"

చిత్రకారుడు: షి. లక్ష్మణరావు, వెల్లటూరు.